# తొలి వెలుగు

బుధవారం,
28 జులై 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## భగ్గుమంటున్నాయి



ముంబై :

దేశవ్యాప్తంగా వంటనూనెలు స్టవ్ వెలిగించక ముందే భగ్గుమంటున్నాయి. పెట్రోల్,డీజిల్ రేట్లనుమించిమండిపోతున్నాయి.గడిచిన ఆరు నెలల్లో వంటనూనెల రేట్లు ఆకాశాన్నంటాయి. జూన్ నెలలో డీజిల్, పెట్రోల్ ద్రవ్యోల్బణం 12.68 శాతంగా ఉండగా... వంట నూనెల ద్రవ్యోల్బణం ఏకంగా 34.7శాతంగా నమోదైంది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## వ్యాక్సిన్ వేసుకున్నా..రెండుసార్లు

● ముంబైలో యువ డాక్టర్‌కు కరోనా



ముంబై :

ముంబైకి చెందిన డాక్టర్ సృష్టికి ఏకంగా మూడు సార్లుకరోనా పాజిటివ్ అని తేలగా.. వ్యాక్సిన్ వేసుకున్నాకే రెండుసార్లు పాజిటివ్ రావటం గమనార్హం. ఈ మూడుసార్లు తనకు పెద్దగా లక్షణాలు కనిపించలేదని ఆమె తెలిపారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..



# ఫిర్ భీ!



అంతా గులాబీమయం.. ఐనా కమలమంటే భయం

- అందరినీ లాగేశారు.. అయినా..!
- హుజూరాబాద్ పేరు చెప్తే చాలు..!
- సారును గడగడ వణికిస్తున్న బైపోల్
- ఈటలను ఒంటరి చేయటానికి..
- చేయని ప్రయత్నం లేదు
- ఎంత ఖర్చైనా ఫర్లేదు.. లాగండన్నారు

హైదరాబాద్, తొలి వెలుగు :

సీఎం కేసీఆర్ కు.. హుజురాబాద్ ఉప ఎన్నిక కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎన్ని చేసినా, ఎంత చేసినాగెలుపుమీదనమ్మకం పోతోంది. కోట్లు కుమ్మరిస్తున్నా ఓట్లు వస్తాయా లేదోనన్న ఆందోళన పీడిస్తోంది. దీంతో ఒక్కో ఓటును లెక్కవేసి.. పక్కకు పెట్టుకుంటున్నారు. కొత్త శత్రువును ఓడిచేందుకు.. పాత శత్రువులను వెతికిమరీచేరదీస్తున్నారు. హుజురాబాద్‌పై కేసీఆర్ ఎంతలా భయపడుతున్నారంటే.. 2004 నుంచి హుజురాబాద్‌లోటీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులనూ గులాబీ గూటికి తీసుకొని వచ్చేశారు. ఫలితంగా గతంలో ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్‌పై పోటీ చేసిన అభ్యర్థుల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పుడు ఆయా పార్టీల్లో లేరు. చాలా రోజుల క్రితమే టీఆర్ఎస్‌లో చేరి బీసీ కమిషన్ సభ్యుడిగా నజరాన అందుకున్న వకుళాభరణం కృష్ణమోహన్ రావు.. గతంలో 2009, 2010 (ఉప ఎన్నిక)లో కాంగ్రెస్ తరపున టీఆర్ఎస్‌ను ఢీకొట్టి.. ఆపై టీఆర్ఎస్‌లోనే చేరారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

https://tolivelugu.com/

## సార్ పైనే వార్..



అనుకున్నదొక్కటి..అయ్యిందొక్కటి..ఇది కేసీఆర్ కు బాగా సూట్ అయ్యే పాట. ఈటలను పార్టీ నుంచి పక్కకు తప్పిస్తే..ఇప్పుడు ఏకంగా కలల్లోకే వస్తున్నాడు. మామూలుగా అయితే హుజూరాబాద్ ఎన్నికను టీఆర్ఎస్ బీజేపీ ఫైట్ అనుకుంటారు..కానీ సీన్ మాత్రం అలా లేదు. ఈటల వర్సెస్ కేసీఆర్ అన్నట్టుంది. ఎందుకంటే ఈ ఎన్నికకు కేసీఆర్ ఇస్తున్న ప్రాధాన్యత అలాంటిది. ఇప్పుడు సార్ పథకాలిచ్చినా హుజూరాబాద్ కే.. అపాయింట్ మెంట్స్ ఇచ్చినా అక్కడికే.. ఆఖరికి ఎవరితోని ఏం మాట్లాడాలన్నా హుజూరాబాద్ టాపికే. అందుకే ఈ ఎన్నిక ఈటల వర్సెస్ కేసీఆర్ గా మారిపోయింది. దళిత మహిళ లాకప్ డెత్ అంటే మీనమేషాలు లెక్కించే ఈ సర్కార్.. ఇప్పుడు ఏకంగా ప్రగతి భవన్ లో దళితులతో సహపంక్తి ఎందుకు..? ఈటల పుణ్యం కాదా..? దానికి తోడు ఈటల ఆత్మగౌరవ నినాదం.. నేరుగా సారుపైకే ఎక్కుపెట్టిన రామబాణంలా ఉంది మరి. ఇలా ఏ యాంగిల్ లో చూసినా.. ఈ యుద్ధం కేసీఆర్ వర్సెస్.. కాదు కాదు.. ఈటల వర్సెస్ కేసీఆర్.

## బీఎస్పీలోకి ఆర్ఎస్

అక్షరం..ఆర్థికం.. ఆరోగ్యం



హైదరాబాద్, తొలి వెలుగు :

క్లారిటీ వచ్చేసింది. రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ గూటికే చేరుతున్నారు. ఈ విషయాన్ని ఆయన తరపున స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ స్వాములు కన్ఫామ్ చేశారు. ఆగస్టు 8న ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం అనే మూడు సిద్ధాంతాలతో బహుజన సమాజాన్ని ఉన్నత స్థాయికి చేర్చేందుకే.. ప్రవీణ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారని చెప్పారు స్వాములు. నల్గొండ జిల్లాలోని ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో ఆగస్టు 8న భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. దాదాపు 5 లక్షల మంది సాక్షిగా బీఎస్పీలో చేరతారని ప్రకటించారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## సారొచ్చారు..



హైదరాబాద్, తొలి వెలుగు :

హుజూరాబాద్ ఉప ఎన్నిక కేసీఆర్ కు చుక్కలు చూపిస్తోంది. తెగ హైరానా పడుతున్నట్లు కనిపిస్తోంది. మరి.. సర్వేల్లో కష్టమని తేలిందో..? లేక.. ఈటలను ఎదుర్కునేందుకు దీటైన అభ్యర్థి దొరకలేదో..? గానీ.. కేసీఆర్ మాత్రం భయపడుతున్నాడని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## దళిత-గిరిజన దండోరా

హైదరాబాద్, తొలి వెలుగు :

పోరుబాటకు సిద్ధం



స్వరాష్ట్రంలోనూ గిరిజనులు భూమి కోసం బాంచెన్ కాల్మొక్తా అనాలా... అటవి సంపదకు అధిపతులుగా ఉన్న గిరిజనులు భూములు సాగుచేసుకోవద్దా... సీఎం కేసీఆర్ చెప్పినా సరే ఫారెస్ట్ ఆఫీసర్లు గిరిజనులపై దాడులెందుకు చేస్తున్నట్లు... దళిత, గిరిజనులను మాయ మాటలతో ఇంకెంతకాలం మభ్య పెడతారు... అంటూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పోరుబాటకు రెడీ అయ్యారు.గిరిజనులు, దళితులు సాగుచేసుకునే పోడు భూముల రైతులపట్ల ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు కొత్తేమీ కాదు. స్వయంగా ఎమ్మెల్యేలే అధికారులపై మండిపడ్డ ఘటనలు అనేకం. బ్రతిమాలి, కాళ్లు మొక్కినా అధికారులు వినకపోతే గిరిజనులు ఎన్నోసార్లు తిరగబడ్డారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## ప్రధాని అవుతా.. డాన్ గర్ల్ ఫ్రెండ్

ఏదో ఓరోజు పాకిస్తాన్ కు ప్రధాని అవుతానని అంటోంది నటి మెహ్విష్ హయత్. భారత్ లో బాంబు దాడులకు పాల్పడిన క్రూరుడు దావూద్ ఇబ్రహీం.. తన వెనుకున్నాడనే ధైర్యంతోనే ఆమె ఈ ప్రకటన చేసి ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## దళిత బంధు.. ఎలా పుట్టిందంటే?

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# లక్ష కోట్లు.. 50 సీట్లు



## కేసీఆర్ లెక్క ఇదేనా?

- దళిత బంధు పేరుతో పొలిటికల్ గేమ్
- దృష్టంతా 50 నియోజకవర్గాల మీదేనా!
- లాంగ్ టర్మ్ అధికారం కోసం వీర స్కెచ్



హైదరాబాద్ ప్రతినిధి, జులై 27(తొలి వెలుగు): దళిత బంధు పథకం పేరుతో సీఎం కేసీఆర్.. అతి ప్రమాదకరమైన రాజకీయ క్రీడ ఆడబోతున్నారా? దళిత ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలను శాశ్వతంగా తన గుప్పిట్లోకి తీసుకోబోతున్నారా? 50 నియోజకవర్గాలను పట్టుకుంటే చాలు..వరుసగా అధికారంలోకి రావొచ్చని భావిస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ మేధావులు. దళిత బంధు పథకం కేవలం హుజురాబాద్ ఉపఎన్నిక కోసమేకాదు.. తెలంగాణలో వీలైనంత కాలం అధికారంలో ఉండేందుకు కేసీఆర్ వేస్తున్న స్కెచ్ అని మేధావులు విశ్లేషిస్తున్నారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

నాడు ఆర్టీసీ కార్మికులు.. నేడు దళితులు..

## అంతా మాయ





https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

## 'ఖాకీ' చకులు



హైదరాబాద్, తొలి వెలుగు :

ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గొప్పలు చెప్పుకోవడమే గానీ.. తెలంగాణలో కొన్నిచోట్ల పోలీసుల దౌర్జన్యాలకు అడ్డు, అదుపు లేకుండాపోయాయి. సమస్య వస్తే సాయం చేయాల్సింది పోగా.. నేరస్తులతో చేతులు కలిపి అమాయకులను వేధిస్తున్నారు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

## ఇది వివక్ష కాదంటారా?

- ప్రగతి భవన్ లో కేసీఆర్ కు సెపరేట్ ప్లేట్
- సహపంక్తి భోజనం అని చెప్పి ఇదేం తీరు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు
- ఇదేం మర్యాద అంటున్న దళిత మేధావులు

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..